
# తరంగిణి

## తెలుగు వెలుగు



ఉగాది 2014 సంచిక



జయ నామ

సంవత్సర

ఉగాది

శుభాకాంక్షలు!

Ohio GI

Ohio Gastroenterology & Liver Institute

Global expertise, local care

**Ohio Gastroenterology & Liver Institute**

**wishes you a**

# Very Happy Ugadi



## Ravi Ravinuthala, MD, MRCP(UK)

**Board certified in**
**Gastroenterology and Transplant Hepatology**

**Director, *Liver Clinic at Ohio GI***
**Director, *Mercy Health Liver Center***
**Associate Professor of Gastroenterology,**
***University of Kentucky, Lexington, KY***
**Associate Professor of Digestive Diseases,**
***University of Cincinnati, Cincinnati, OH***

***Comprehensive care for all gastrointestinal & liver problems***

**8271 Cornell Rd, Ste 730, Cincinnati, OH 45249**
**4746 Montgomery Rd, Cincinnati, OH 45212**

## జయ నామ సంవత్సర శుభాకాంక్షలు!



ప్రచురణ : ద్విసాంవత్సరిక పత్రిక

మూల్యము: అమూల్యము!

## తరంగిణి కార్యవర్గ సభ్యులు :

- **PRASAD KONERU**
- **MAMATHA GUDIMALLA**
- **KISHORE KALIKIRI**
- **DEEPTHI SRINIVAS PENDYALA**
- **VARMA DATLA**

# సంపాదకీయం

*మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఇచ్చే కానుక- ఆధ్యాత్మిక జ్ఞానం! మన ఆధ్యాత్మిక భావాలు కంటికి కనిపించకుండా, చెవికి వినిపించకుండా తెల్లవారుఝామున మెల్లమెల్లగా నేలకు జాలువారు సూర్య కిరణాల వలె ప్రపంచమంతా వ్యాపిస్తాయి. - స్వామి వివేకానంద*

**స్వామి వివేకానంద ఆశించినట్టుగా మన ఆధ్యాత్మిక జ్ఞానం, సంస్కృతి ప్రపంచమంతా విస్తరించే ముందు మన సంస్కృతి మనం చేజార్చుకోకుండా పదిలంగా కాపాడుకోవలిసిన బాధ్యత మనందరిపైనా ఉంది. సప్తసముద్రాలు దాటినా, సుదూర తీరాలు చేరినా, మూలాలు మరువకుండా... మొదటగా మనం తెలుగువారిమేనన్న సత్యాన్ని విస్మరించకుండా...తరంగిణి నిర్వహించే మన తెలుగు వారి సంప్రదాయ పండుగల లో తప్పకుండా పాల్గొనే మన తరంగిణి సభ్యుల ఉత్సాహం అందరికీ స్ఫూర్తిదాయకం.**

**ఇక అట్టహాసంగా జరిగే ఉగాది లాంటి వేడుకలకి చిన్నారుల కోలాహలమే నిజమైన పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది. చిన్నారులే తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ వేడుకలలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఇందుకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకూ, గురువులకూ ప్రత్యేక ధన్యవాదాలు!**

**మే10, 2014 న జరుగుతున్న ఈ తరంగిణి ఉగాది వేడుకలకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం.**

**తరంగిణిని ప్రోత్సహిస్తున్న సభ్యులు, ప్రకటనదారులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషుల అభినందనల సహితంగా అందరికీ జయనామ సంవత్సర శుభాకాంక్షలు.**

మీ అమూల్యమైన అభిప్రాయాలను మరియు ప్రచురణ కోసమై రచనలను ఈ క్రింది ఈ-మెయిల్ కి పంపగలరు.

**సంపాదకురాలు : దీప్తిశ్రీనివాస్ పెండ్యాల.**

**సలహాలు& సహాయకులు : తరంగిణి కార్యవర్గ సభ్యులు.**


**Editor-in-Chief: Deepthi Srinivas Pendyala**

**Suggestions & Support: TARANGiNi Committee Members.**

**Contact: info@tarangini.org**

# ఈ సంచిక లో . . .

- మన పండుగలు:
  - *ఆనందాహ్లాద హేళి – అందాలవర్ణాల కేళి - హోళీ!!*
- తరుణీ తరంగిణి ప్రత్యేకం :

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ -'శ్రీను వైట్ల ' దంపతులతో ఇంటర్వ్యూ!

- Exclusive Interview with Block Buster Movie Director –
  Srinu Vaitla and his wife Roopa Vaitla.
- EVENT PROGRAM SCHEDULE
- శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలు!
- Mini Marathon
- Photo Gallery- రమణీయం... ఈ తరంగణీయం!!
- సాహితి –
  - Refilling Magical Spirit Sack- Poem
  - తత్వానికి ప్రతి తత్వం- ఇదే ప్రకృతి తత్వం!
- Winter Sports Results
- తరంగిణి తెలుగు పాఠశాల
- Graduating Seniors & Achivements.
- Sponsor Time

# ఆనందాహ్లాద హేళి - అందాలవర్ణాల కేళి హోళీ!!



మన పండుగలకు కేటాయించిన ఈ మొదటి పేజీల్లో ఈ సారి హోళీ గురించి తెలుసుకుందాము.

మన పండుగలకీ, ప్రకృతికీ సంబంధం తెలిసిందే కదా!

శీతాకాలంలో మంచు చూపించే తెలుపు, ఎండుకొమ్మలు చూపించే నలుపు, దారి పొడవునా గడ్డి చూపించే ఊదా రంగు... ఇలా అతి తక్కువ రంగుల తో నిస్తేజంగా కనబడే ప్రకృతి, శిశిరం వదిలి వసంత ఋతువు మొదలవబోతుందనగా... వర్ణమయం అవుతుంది.

ప్రకృతి మాతకు చెట్లు చిగురిస్తూ ఆకుపచ్చ వర్ణం అద్దుతాయి. గులాబీలు,మందారాలు, సంపెంగలే కాక తోవ పక్కన చిరు వన్నెలు చిందే గడ్డిపూలు కూడారంగురంగుల పూలు విరబూస్తూ, ఎన్నో వర్ణాలు బహూకరిస్తాయి.



మరి మానవజాతి సంగతో?! అందుకే, మేము సైతం ప్రకృతిమాతకు రంగులద్దుతాము అంటూ, ఒక రోజు పూర్తిగా రంగురంగుల లోకాన్ని చూపిస్తారు. ఆకాశాన్ని చుట్టేసే ఇంద్రధనస్సులూ, సూర్యుడి కిరణాలు వెదజల్లే నారింజ రంగులూ, వనాలలో సీతాకోకచిలుకల సందడి వర్ణాలూ ఈ వర్ణాలన్నిటినీ చూసి మురిసిపోతున్న మానవాళి ఆయా వర్ణాలతో చేసుకునే సంబరమే ఈ హోళీ!

***ప్రకృతి వర్ణాల్లో మమేకమయిన మానవాళికి వర్ణానందం అర్ణవమయ్యే రోజే ఈ హోళీ!***

***ప్రాంత, వర్ణ, మత భేదాలేవీ లేకుండా సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చూపించే పండుగ ఈ హోళీ!***

హిందూ ధర్మానికి సంబంధించినదే ఐనప్పటికీ, ఏ పూజలూ, విధి విధానాలు లేని పండుగ ఈ హోళీ! అలా అని ఇతిహాసాలకు సంబంధం లేకుండా ఉండని పండుగలంటూ ఏవీ లేవు. ఈ పండుగకు ముందు రాత్రిరోజు చేసే 'హోళికా దహనం' వెనుక కథ మనలో చాలా మందికి తెలిసిందే!


హిరణ్యకశిపుడు అనే రాక్షసుడు విష్ణు ద్వేషి. విష్ణువుని తన రాజ్యంలో ఎవరూ కొలవకూడదంటూ శాసనాలు చేశాడు. విష్ణు భక్తులకు కఠోర శిక్షలు విధించి హింసించేవాడు. లోక కంటకుడిగా మారి అమాయకులని కూడా బాధించేవాడు.

అతని పుత్రుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. సదా నారాయణ మంత్రం జపించే వాడు. పుత్రుడు కదాని ప్రేమగా చెప్పి చూసినా ప్రహ్లాదుడు లొంగకపోయేసరికి హిరణ్యకశిపుడు కోపోద్రిక్తుడయ్యాడు. ఎన్నో శిక్షలకు గురి చేసినా, చలించని ప్రహ్లాదుడు తండ్రి వద్ద నారాయణ మంత్రం పదే పదే ఉచ్చరిస్తూ, విష్ణువు గొప్పతనాన్ని కీర్తించేవాడు.

హిరణ్యకశిపుడి సోదరి 'హోళికా' అనే రాక్షసి. హోళిక కి అగ్ని లో దహించకుండా ఉండే వరం ఉంది. ఈ వరం గురించి తెలిసిన



హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడితో "నారాయణ మంత్రం గొప్పదే ఐతే నిన్ను రక్షిస్తాడా నీ దేవుడు? ఐతే, అత్త ఒడిలో కూర్చుని ఈ అగ్నిలోకి వెళ్ళుము" అని ఆజ్ఞాపిస్తాడు. నిర్భయంగా హోళిక ఒడిలో కూర్చుని, నారాయణ మంత్రం జపిస్తూనే ఉంటాడు ప్రహ్లాదుడు. ఐతే హోళికకు ఒంటరిగా వెళితే మాత్రమే దహించకుండా ఉండే వరం ఉంటుంది. ఈ విషయం జ్ఞప్తికి లేని హోళిక, చిన్నపిల్లవాడన్న దయ లేకుండా, ప్రహ్లాదుడు ఒడిలో కూర్చోగానే అగ్నిలో కూర్చుంటుంది. ఆ వెంటనే, హోళిక దగ్ధమైపోతుంది. ప్రహ్లాదుడు మాత్రం తన నారాయణ



మంత్రమే తనకు రక్షగా భావించటం చేత, భగవంతుని అంతులేని కరుణకు పాత్రుడవుతాడు. నిప్పు తాలూకు చిన్న మచ్చ కూడా లేకుండా రక్షించబడుతాడు. ఆ తర్వాత 'స్తంభంలో ఉన్నాడా దేవుడు' అంటూ హిరణ్యకశిపుడు ఆవేశానికి లోనుకావటం, ఆ స్తంభం నుంచే నరసింహుడి అవతారంలో విష్ణువు రావటం, దుష్టసంహారం చేయటం,ఆ తరువాత ప్రహ్లాదుడి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండటం తెలిసిందే!

ఐతే ఈ హోళిక దగ్ధమయ్యే సమయంలొ ప్రహ్లాదుడిని క్షమించమని వేడుకుంది. ప్రహ్లాదుడు, ప్రతీ సంవత్సరం ఆమె పేరు ప్రజలు గుర్తుంచుకునేలా వరం ఇచ్చాడని కొంతమంది విజ్ఞులు చెబుతారు. ఇదీ ఐతిహాసిక ప్రాధాన్యత!



కొన్ని ప్రాంతాల్లో తెలుగువారు హోళికా దహనం రోజుని అంటే ఫాల్గుణ పౌర్ణమి ముందురోజుని 'కాముని దహనం' గా వ్యవహరిస్తారు. సతీ శివుల కళ్యాణానికి ముందుపరమేశ్వరుడి ఆగ్రహానికి మన్మధుడు దహనమైనది కూడా ఈ రోజేనని, మనిషిలోని అరిషడ్వర్గాలను దహింపజేయటానికి గుర్తుగా కాముని దహనం చేసి, తరువాతి రోజు ఆనందోత్సాహాలతో వసంతోత్సవంగా హోళీని జరుపుకుంటారని భావిస్తారు.

వివిధ ప్రాంతాల్లో జరుపుకునే ఈ హోళీ రోజు, కృష్ణ లీలలను తలుస్తూ, రాధాకృష్ణులను ఊయలలో కూర్చుండబెట్టి డోలోత్సవం నిర్వహిస్తారు. ఈ కారణం చేత, హోళీ రోజైన ఫాల్గున పౌర్ణమిని డోలాపౌర్ణిమగా కూడా వ్యవహరిస్తారు. సహజసిద్ధంగా లభించే

మోదుగపూలను దంచి పొడిగా చేసి, ఆ సహజరంగులనే హోళీ రంగులకై వాడేవారు. క్రమేణా కృత్రిమ రంగులతో ఆడటం మొదలైనా, ఈ హోళీ ఆటలలో వెల్లివిరిసే సహజమైన స్నేహభావ పరిమళాలు ఏ మాత్రం తగ్గలేదన్నది వాస్తవం.

పరమార్థమేదైనా, పండుగ ఆంతర్యం మాత్రం ఆనందోల్లాసాలతో ప్రకృతి వర్ణాలను ఆహ్వానించటమే!  పిల్లల కేరింతలు, పెద్దల కోలాహాలం చూస్తూ శిశిరానికి పలికే వీడ్కోలును ఆస్వాదించటమే!

## INDONESIA GIFTS SARASWATI DEVI STATUE TO WASHINGTON D.C., USA.



According to Hindu Beliefs, Saraswati Devi is considered as Goddess of Education, Arts and Intelligence.  Her 4 hands represent Intellect, Mind, Alert and Ego.

Indonesia is a country with largest Muslim Population. Only three percent of Hindus live in this nation. This nation has gifted 16 ft Beautiful Saraswati Devi Statue to Washington, DC, USA. It is to be inaugurated near the White House.
"Saraswati is one of the Goddesses in Hinduism. Yet, her representation at the Indonesian Embassy was not decided out only of any religious grounds, but more on its symbolized values that parallel with several key principles of Indonesia-U.S. relations under comprehensive partnership, in particular education and people-to-people contact," a spokesperson at the Indonesian Embassy told the media.

So, when we go to Washington next time, We can see this sacred statue of Saraswati Devi nearby Whitehouse.

**మృదువుగా మాట్లాడాలి.**

**మృదువుగా వ్యవహారాన్ని చక్కబెట్టాలి. మృదువుగా హెచ్చరించాలి.**

**మృదుత్వాన్ని మించి పదునయిన ఆయుధం లేదు.**

**- భీష్మాచార్య**



# EXCLUSIVE INTERVIEW WITH BLOCK BUSTER MOVIE DIRECTOR – SRINU VAITLA AND ROOPA VAITLA.

*By- Deepthi Srinivas Pendyala*

Deepthi: అందరూ అడిగే ప్రశ్నే! మీరు డైరెక్టర్ కాకుండా ఉంటే, ఏ కెరీర్ లో ఉండేవారు?!

Sreenu Vaitla: Cultivation. నాకు మొదటినుంచీ వ్యవసాయం అన్నా, సినిమా అన్నా చాలా ఇష్టం. వ్యవసాయ కుటుంబం నుంచే వచ్చాను కనుక, ఖచ్చితంగా వ్యవసాయమే చేసుకునేవాడినండీ!

Q: మీ అన్ని మూవీస్ లో చేసిన అందరు హీరోల్లో ఎవరంటే ఎక్కువ ఇష్టం?! మీరు డైరెక్ట్ చేయని పాత తరం నటుల్లో మీకు ఇష్టమైన హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? "ఒక్కసారి వీళ్ళని డైరెక్ట్ చేసే అవకాశం ఉంటే బాగుండేది" అని అనిపించిన సందర్భం ఉందా?!

నేను చేసినవాళ్ళలో ఇష్టులు ఉన్నారు కానీ ఇంకా చాలా మందితో వర్క్ చేయాలి కనుక ఇష్టాలను బయటపెట్టటం కష్టమండీ (నవ్వు)...! పాత తరంలో మాత్రం రామారావు గారు, నాగేశ్వర్రావు గారు,ఎస్వీయార్, ఇంకా సూర్యకాంతం గారన్నా చాలా ఇష్టం. ఈ లెజెండ్స్ లో ఎవరికీ అసిస్టెంట్ డైరెక్టర్ గా కూడా చేయలేకపోయాను అని అనిపిస్తూంటుంది.

Q: మూవీ ఫీల్డ్ లో సెంటిమెంట్స్ ఎక్కువంటారు. మీకూ సెంటిమెంట్స్ ఉంటాయా?

చాలా ఉన్నాయండీ. ఒక లొకేషన్ లో సక్సెస్ వచ్చిందంటే, మళ్ళీ నెక్స్ట మూవీలో ఆ లొకేషన్ ఉండేలా చూసుకుంటాను. ఆర్టిస్ట్ ల విషయంలో కూడా అలా కొందరిని prefer చేస్తాను.వీలైనంత వరకు నమ్మకం మూఢనమ్మకంగా మారకుండా జాగ్రత్త పడుతుంటాను.

ప్రస్తుతం వస్తున్న మీ 'ఆగడు'...ఆగి ఆగి వస్తున్నట్టున్నాడు. ☺ Of course, వచ్చాకెలాగూ ఆగడు, అది వేరే విషయం... నో, మా సిన్సినాటి తెలుగువారు 'ఆగడు' కోసం ఇంకా ఎన్ని రోజులు ఆగాలంటారు?

(నవ్వు) సెప్టెంబర్ లో తప్పకుండా వచ్చేస్తాడండీ! 100% Sure గా సెప్టెంబర్ లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నాము.






Q. సినిమా వసూళ్ళు పక్కన పెడితే, మీకు డైరెక్టర్ గా ఎక్కువ Satisfaction ఇచ్చిన మూవీ ఏంటి?

Director గా అన్ని విధాలుగా ఎక్కువ సంతోషాన్నిచ్చిన మూవీ మాత్రం దూకుడు!

Q. ప్రస్తుతం వస్తున్న మీ "ఆగడు "- మరో దూకుడు అవుతుందంటారా? ప్రిన్స్ కి, మీకు హ్యూమర్ కెమిస్ట్రీ చక్కగా వర్కవుట్ అయింది! అదే Expect చేయొచ్చంటారా?!

తప్పకుండా అంచనాలను మించేలా ఉంటుందండీ...వినోదం, యాక్షన్ అన్ని ఎలిమెంట్స్ ఉన్న మూవీ ఇది! దూకుడులో మహేష్ బాబు లో ఒకే angle చూశారు. ఇప్పుడు అతనిలోని పీక్ లెవెల్స్ చూస్తారు. అసలైన మహేష్ బాబు ని చూస్తారు.



Deepthi: రూపా గారు, చిన్న Twisty Question తో మొదలుపెడదాము. మీకు ఇష్టమైన డైరెక్టర్ అంటే కచ్చితంగా మీ వారి పేరే చెబుతారు. శ్రీను వైట్లగారు కాకుండా మీకు ఈ జెనెరేషన్ డైరెక్టర్స్ లో ఎవరంటే ఎక్కువిష్టం!?

Roopa Vaitla: (నవ్వు)... కొంచెం కష్టమైన ప్రశ్నే! ఎవరి ప్రత్యేకత వారిదే ఐనప్పటికీ ఒక్కరే అంటే మాత్రం... My All Time Favorite Director మాత్రం - మణిరత్నం గారు! ఒక్క 'గీతాంజలి' మూవీ ని కనీసం 20- 30 సార్లు ఐనా చూసుంటాను.అంత ఇష్టం ఆ మూవీ అన్నా, డైరెక్షన్ అన్నా...! ఇక సంగీతంలో ఇళయరాజాగారన్నా అంతే ఇష్టం. నాకు అవకాశం వస్తే, నేను ఈ ఇద్దరినీ కలవాలని కోరుకుంటాను! గత తరం డైరెక్టర్స్ లో మాత్రం బాలచందర్ గారంటే ఇష్టం! తెలుగులో చెప్పాలంటే రాఘవేంద్రరావుగారు, ఇలా ఇంకా చాలామందే ఉన్నారు. ఐతే చిత్రమేంటంటే పెళ్ళవకముందు చాలా చాలా మూవీస్ చూసేదాన్ని.పెళ్ళయ్యాక మాత్రం చూడటం తగ్గిపోయింది. అసలు టైం ఎలా గడిచిపోతుందో తెలీట్లేదండీ!...బిజీ,బిజీగా!

ఎలాగూ, పెళ్ళి విషయం వచ్చింది కనుక కాస్త ఆ రోజుల్లోకి వెళ్దామండీ! మీవారి మూవీస్ లో ఎక్కువగా ఫ్యామిలీ బంధాలకు ప్రాధాన్యత ఇస్తూ, హీరో/హీరోయిన్ కి దాదాపుగా ఒక జాయింట్ ఫ్యామిలీ ఉంచుతారు కదా... ప్రతీ మూవీ లో, పెళ్ళి అనేవరకు హీరో కొన్ని adventures అయినా చేయాల్సిందే! మీ ఇద్దరి భావాలకు అద్దం పడుతాయా అవన్నీ? అయితే, మీ పెళ్ళి ఎలా జరిగింది? అడ్వెంచర్స్ చేసారా? మామూలుగా అందరిలాగే జరిగిందా?!

చాలా అండీ! చాలా చాలా అడ్వెంచర్స్ జరిగాయి.( నవ్వు)! నన్ను ఏదో ఫంక్షన్లో చూసారు. ఎవరో ఫ్రెండ్ ఇలా Director అంటూ పరిచయం చేశారు. నేను పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఆయన మాత్రం అక్కడితో వదలకుండా పరిచయం పెంచుకున్నారు. ఆనందం రిలీజ్ అయ్యాక

ఫోన్ చేసి, నా మూవీ రిలీజ్ అయింది, పెళ్ళి చూడండి అంటే, అప్పుడికమా అమ్మతో కలిసి ఆనందం చూడటం జరిగింది. ఆ తర్వాత ... పెళ్ళి చేసుకుంటానంటే ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకోలేదు. కానీ, ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా ఈ అమ్మాయినే చేసుకుంటానని చెప్పి... ఇలా కొంచెం అడ్వెంచరస్ గానే పెళ్ళి జరిగింది.అప్పుడూ ఆయనే ప్రపోజ్ చేసారు. ఇప్పటికీ చేస్తూనే ఉంటారు. నేనే ఆయనంత expressive కాదేమో?!

అవును మరి, Proffession కూడా Expressive & Creative Field లోనే కనుక శ్రీను గారు expressive గా ఉండటంలో ఆశ్చర్యం లేదు!

అవునండీ!! That's True! నా విషయంలోనూ చాలా Expressive! I'm lucky!

పెళ్ళి ఏ సంవత్సరంలో జరిగింది?!

August 14, 2003. అంతకుముందు రెండేళ్ళుగా తెలుసు.అంటే మొత్తంగా మా బంధానికి దాదాపు 14యేళ్ళు!

‘రెడీ’ మూవీ లో చెప్పినట్టు, India Independence Day కి సరిగ్గా ఒక్కరోజు ముందు, మీ వారి Independence పోయిందన్న మాట!

(నవ్వులు) అంతే కదండీ!

మీ పిల్లల గురించి చెప్పండి?

మాకు ముగ్గురమ్మాయిలు -

ఆనంది-10 , ఆద్య - 9, అహన-4 .



మీ పెద్దమ్మాయి పేరు ‘ఆనంది’ అంటే ... బహుశా ఆ టైం లో ఆనందం మీ బిగ్గెస్ట్ ఫేవరేట్ మూవీ అయ్యుండాలి? అంతేనంటారా?!

అవునండీ! అదీ ఒక కారణమే! కానీ ముగ్గురు పిల్లలకూ ‘అ’ తో మొదలవటానికి మాత్రం మరో కారణముంది. శ్రీను వైట్ల వాళ్ళ అమ్మగారి పేరు అనసూయ. చిన్నతనంలోనే అంటే 8 యేళ్ళ వయసులో ఎంతో ప్రియమైన అమ్మని పోగొట్టుకున్నారు. అమ్మ మీద ప్రేమతో ఆవిడ పేరులో మొదటి అక్షరంతో మా అమ్మాయిల పేర్లు వచ్చేలా చూశారు.

ఒకవేళ, మీ అమ్మాయిలు కూడా మూవీ ఫీల్డ్ లో career build చేసుకుంటామంటే ఆ నిర్ణయాన్ని సపోర్ట్ చేస్తారా?!

తప్పకుండా!! మాకు సినీ పరిశ్రమ అంటే తల్లి లాంటిదే! సో, మా పిల్లలు కూడా ‘ఇదే ఫీల్డ్ లో ఇంట్రెస్ట్ ఉంది, వస్తాము’ అంటే, మేము తప్పకుండా సపోర్ట్ చేస్తాము. అంతే కాకుండా మా పిల్లలకు ఏది కరెక్ట్, ఏది తప్పు అని నిర్ణయించుకునే maturity ఉందని పూర్తి నమ్మకం ఉంది. అందుకే, మేమిద్దరమూ వాళ్ళ నిర్ణయం ఏదైనా ఆమోదిస్తాము!

.

6. ఒక హిట్ డైరెక్టర్ గా 'శ్రీను వైట్ల ' అంటే మంచి స్కోర్ అండ్ రికార్డ్ ఉంది! ఐతే, ఒక భర్తగా మీరు శ్రీను వైట్ల గారికి ఎన్ని మార్క్స్ ఇస్తారు? మీ పిల్లలకు ఫాదర్ రోల్ లో ఎన్ని మార్క్స్ ఇస్తారు!? (On a scale of 10)

ఒక తండ్రిగా మా పిల్లల విషయంలో 10/10 ఇస్తానండీ! మరి, ఒక భర్తగా అంటే మాత్రం...10/10 ... కాదు, కాదు......9/10 ఇస్తాను. (నవ్వు)

మీరు భర్తగా 10/10 ఇచ్చుంటే ఖచ్చితంగా నమ్మేవాళ్ళం కాదేమోనండీ(నవ్వు)...ఆ ఒక్క మార్కు ఎక్కడ తగ్గించారో మాకూ చెప్పండి?!

తన Busy Profession ని ఎంత అర్థం చేసుకున్నా, ఒక్కోసారి అలా...మా కోసం కొంచెం ఎక్కువ సమయం గడిపితే బావుండనిపిస్తుంది. (నవ్వుతూ) అలాగని పెద్దగా కంప్లెయింట్స్ లేకున్నా, మీ తరంగిణి- తెలుగు వెలుగు బుక్ లో భర్తగా 10/10 అని రికార్డ్ అయి ఉంటుంది కనుక ఇక నాకోసం ఏమీ చేయక్కర్లేదని డిసైడ్ అయిపోతారు.

మీవారి Direction లో వచ్చిన మూవీస్ లోకెల్లా, అత్యధికంగా నచ్చిన మూవీ ఏది?!

రెడీ మూవీ! ఎన్ని సార్లు చూసినా చూడాలనిపిస్తుంది. ఇక దాని తర్వాత "ఢీ" మూవీ అన్నా అంతే ఇష్టం!

**ఈ మూవీస్, లైటింగ్స్, హడావిడి... వీటన్నిటినుంచీ దూరంగా ఒక 1మంత్ హాయిగా, జస్ట్ మీ ఫ్యామిలీ మాత్రమే గడపమంటే, మీ ఇద్దరికీ ఇష్టమైన వెకేషన్ స్పాట్ ఏంటీ!?**

It's Europe! ఎన్నో సార్లు వెళ్ళినా, ఇలా మీరన్నట్టు పూర్తిగా 20 To 30 Days ఎప్పుడూ కుదరలేదు. కుదిరితే మాత్రం ...we prefer Europe.

**ఇంటర్వ్యూ ముగించే ముందు మరొక్క ప్రశ్న శ్రీను వైట్ల గారికి...**

**మీరెంత బిజీ అయినా అర్థం చేసుకుని సహకరిస్తారు కనుక భార్యగా స్కోర్ ఇవ్వమంటే రూప గారికి 10 /10 ఇవ్వాల్సిందే కదండీ?!** ☺ అందరూ చెప్పేలా కాకుండా ... కొంచెం Expressive గా (మీ మూవీస్ లో హీరోతో చెప్పించే ఫీల్ తో...) ఎందుకు 10/10 ఇస్తున్నారో చెప్పండి. **రూపా గారూ! ఈ ప్రశ్నకు సమాధానం బట్టి మీరు స్కోర్ మార్చుకునే వీలుందండీ! తన స్కోర్ పెంచవచ్చు, తగ్గించవచ్చు!** ?!

Sreenu Vaitla: 10/10. అందులో సందేహం లేదండీ. నేనెంత బిజీగా ఉన్నా, ఇంటి వ్యవహారాలన్నీ, పిల్లలకు సంబంధించినవి అన్నీ తనే చూసుకుంటుంది. నా బిజీ లైఫ్ ని చక్కగా అర్థం చేసుకుని సహకరిస్తుంది. కనుక...ఏ కంప్లెయింట్స్ లేవు. 10/10 ఇవ్వాల్సిందే!! Expressive గా చెప్పాలంటే... నేను ఒకటే నమ్ముతానండీ. నాకు భగవంతుడంటే చాలా నమ్మకం. ఎవరికి ఎవరు కరెక్ట్ అని నిర్ణయిస్తాడు. వాళ్ళనే కలుపుతాడు. అదే నిజం కూడా! నా నేచర్ కి రూప కరెక్ట్ అని భావిస్తాను. అందుకే 10/10 ఇచ్చేస్తాను.

చాలా చాలా థ్యాంక్స్ అండీ! మీలాంటి చక్కని జంట ఇలా మా తరంగిణి కి ఇంటర్వ్యూ ఇవ్వటం మాకెంతో ఆనందాన్నిచ్చింది. ఈ జయ నామ నూతన సంవత్సరంలో, మీ కెరీర్ ఇదే పంథాలో దూసుకెళ్ళి మరెన్నో అద్భుత విజయాలు మీ సొంతం కావాలని ఆశిస్తూ... శెలవు!!

















# UGADI-2014

# EVENT PROGRAM SCHEDULE

**Welcome Address**

Deepthi Srinivas Pendyala

**Ganesha Vandanam**

- Padmaja Kandisetty

**Slokas and Bhajans**
Priya Ramanujam

- Ananya Desai
- Ananya Kakumanu
- Kavya Chintakayala
- Laghna Chintakayala
- Nitya Vangala
- Riya Allamaneni
- Somya Sharma

**Dance Shiva Dance**
Phane Jayanthi Sen

- Aadya Jambula
- Inesh Radhakrishna
- Nidhi Ramineni
- Nitya Pulipaka
- Shruti Pulipaka
- Sahana RadhaKrishna

**Little Munchkins**
Padmaja Kandisetty /

Swapna Yaskhi

- Ananya Polaki
- Charith Manas Palati
- Navya Duggisani
- Ronith Reddy
- Shreya Reddy
- Tarun Reddy
- Tiara Yaskhi
- Sourish Kandisetty

**Bhajan – Shubham**

Veena Ramesh / Srivalli Terala

- Akshaya Ambati
- Manasvi Guduru
- Rhea Rao
- Riya Irigireddy
- Riya Terala
- Shreya Terala

## Cleveland Rocks
Mason Dance Center / Pranita Patil

- Bridget Alcox
- Erica English
- Drew Erickson
- Megan Goebel
- Brihana Joseph
- Cami McCreary
- Marley Meinking
- Marlyna Orebaugh
- Megan Smith
- Hallie Stelzle
- Abby Stephenson
- Kacy Warne

## Welcome to Miami
Mason Dance Center / Pranita Patil

- Addison Barham
- Briana Craig
- Destyni Dulin
- Alejandra Estrada
- Kailey Macke
- Victoria Nelson
- Alisha Patil
- Morgan Perkins
- Anna Rivera
- Hailey Spencer
- Serena Truong

## Bapu Bommalu
Geetha Devi Chaladi

- Aarav Dalal
- Anvitha Chaladi
- Pradul Thiyyanoormana
- Sai Srautharsh
- Shravya Dhayapule
- Swetha Vasanth

## Mass Abbayilu - Class Ammayilu
Kavitha Reddy/Madhuri Reddy
Vinitha Madadi

- Anish Kandi
- Anisha Nandra
- Revanth Manchineella
- Risha Chada
- Saketh Kalikiri
- Swaathi Reddy

## Rock Stars
Swapna Yaskhi / Lakshmi Uppuganti

- Avaneesh Konda
- Sahasra Uppuganti
- Shagun Hempal
- Taman Yaskhi

## Veena Naadam

- Swapna Burra

## Ghagra Dance
Tejal Patel

- Annika Patel
- Diya Patel
- Harshita Nune
- Hinal Patel
- Riddhi Patel
- Riya Irigireddy
- Riya Patel
- Shalini Patel
- Sonal Marla
- Tanya Marla

## Devi Durga Devi
Phane Jayanthi Sen

- Haarika Ravipati
- Manasi Kanna
- Nimisha Ambati
- Nitya Ramesh
- Tanisha Senthil
- Veena Ganti
- Vindhya Ganti

## Guitar Boys
Prasad Koneru

- Jeremy Collins
- Nikhil Prabhakar
- Niraj Koneru
- Rajeev Kunaparaju

## Ee Taram- Vandemataram
**Mounica Burada & Sharanya Vojjala /**
Deepthi Pendyala & Uma Mudili

- Aashritha Kondapalli
- Abhinav Ram Chaladi
- Hitesh Burada
- Krishna Kaushik Burra
- Mahita Somanchi
- Mounica Burada
- Rinav Tata
- Sai Sathvik Vojjala
- Sharanya Vojjala
- Shriya Pendyala
- Sriyansh Pranav Pendyala
- Sumedha Kommuru
- Suyasha Kommuru
- Sowmya Kommuru

## Krishna Nee Begane Baaroo
Phane Jayanthi Sen

- Aahana Katneni
- Neha Gunda

## Gunday
Madhuri Kunaparaju/
Rajita Koneru

- Alekhya Kondragunta
- Arnav Komaragiri
- Niraj Koneru
- Nishanth Kondragunta
- Pranav Reddy Purma
- Rajeev Kunaparaju

## Holi Hai
Satrangi School of Fusion/
Rama Ganakota

- Amuktha Boyinepally
- Harshita Uppuganti
- Kalpak Duddella
- Lakshmi Avanthsa
- Nithya Duddella
- Shreyas Reddy
- Siddarth Reddy Dasari
- Sonali Reddy Dasari
- Srujay Reddy Purma
- Tanvi Reddy
- Varun Gudla
- Vishnu Avanthsa

## Cinci Rockers
Sirisha Kothapalli/
Aruna Duggisani

- Kushal Kothapalli
- Nikhil Prabhakar
- Rhushath Reddy Panyala
- Saketh Nallapaty
- Tanush Duggisani

Tarangini Updates

## Tollywood Medley
Priya & Sarada/
Mamatha Kattamuri

- Isha Matta
- Nikhila Kattamuri
- Nikita Rajan
- Shrisoumya Kattamuri
- Shruthi Rajan
- Simhya Karthikeyan

## Telugu Vaibhavam
**By TARANGiNi Telugu Patasala Students**

- Abhinav Chaladi
- Ananya Polaki
- Anisha Nandra
- Hitesh Burada
- Lakshmi Avanthsa
- Manasvi Guduru
- Neha Gunda
- Niraj Koneru
- Nitya Gatla
- Rajeev Kunaparaju
- Ronith Abbu
- Shriya Pendyala
- Srikar Koduru
- Swaathi Reddy
- Varsha Battina
- Vishnu Avanthsa

## Ramleela Dhamal
Deepthi Reddy

- Aashna Kaila
- Neha Patil
- Raina Chada
- Sanjana Reddy
- Shravya Kolli

## Dance Medley
**Alekhya Mannava /Prachi Lele/ Sharanya Vojjala/ Shivani Singh / Sneha Kandi**

- Alekhya Mannava
- Prachi Lele
- Sharanya Vojjala
- Shivani Singh
- Sneha Kandi

## Mohabbatein
Madhuri Kunaparaju

- Madhuri Kunaparaju
- Kajal Kiran

## Nenaa? Nuvvaa? Premaa??
Saiprasad Nakka

- Saiprasad Nakka
- Udaya Nakka
- Sridhar Manchala
- Sangeeta Manchala
- Krishna Gunturu
- Aparna Gunturu
- Vijay Yaraveda
- Gowtami Yaraveda
- Venkat Gannamraj
- Shailaja Gannamraj
- Sudhakar Pemmaraju
- Vicheta Pemmaraju
- Ram Tirumalaraju
- Vani Tirumalaraju

## Tarangini Rockers
Mamatha Gudimalla

- Anupama Vadla
- Geetha Devi Chaladi
- Lalitha Boddeti
- Madhavi Abbu
- Mamatha Gudimalla
- Mamatha Kattamuri
- Nandini Thirunavukarasu
- Priya Karthik
- Smitha Garikapati
- Usha Polaki
- Vasavi Boyinepally

## Nagada Sang Dhol Baaje
**Henna Shah& Sanjana Reddy Are Madhavi Are**

- Henna Shah
- Sanjana Reddy Are

## UC Students Performance
**Rosanna Bandyopadhyay/**

**Deepthi Kotamraju**

- Deepthi Kotamraju
- Priyanka Pemmaraju
- Satya Sri M
- Shruthi Chandrika
- Swathi Ravi

**Satrangi**

Satrangi School of Fusion

- Rhea Srivastava
- Ermaan Srivastava
- Aanchal Srivastava
- Jeet Srivastava
- Srishti Shrivastava
- Aditi Rajgopal
- Rohan Banerjee
- Manasvi Guduru
- Riya Sangtani
- Laine Immell
- Morgan Immell
- Divya Kumar
- Kunal Patil
- Poulomee Tripathi
- Shilpa Gadhok
- Nishant Sanakari
- Nishidha Koneru
- Abhishek Nandra
- Mekhala Rao
- Atharav Rao
- Aanaya Tawde

Check for surprises

Swaraanjali by Sowmya Vytla

Bhangra by Nick Hershey & Group

TARANGiNi, Telugu Association of Greater Cincinnati thanks all the Program Participants, Parents, Coordinators and Choreographers for your wonderful efforts to make this event a big success!

TARANGiNi,

The Telugu Association of Greater Cincinnati

thanks all our precious volunteers

For the contribution and time in all TARANGiNi Events and activities!

Our events could not have been a huge success without your help!

HAPPY UGADI !

Team TARANGiNi

# TARANGiNi MINI MARATHON


TARANGiNi has successfully raised over $1960 towards AHA's Heart Mini Marathon. The American Heart Association presented its 37th annual Heart Mini on Sunday, March 16, 2014 in downtown Cincinnati. As Part of Community Involvement in Charities and promoting good motives, TARANGiNi Commnity has actively participated in this Marathon.

TARANGiNi Members have signed up for Half Marathon, 15K Heart Mini, 5K Heart Race, 2K Kids Mini Fun Run, 5K and 10K Heart Walks and a 1K Steps for Stroke. The event was successful and the community children had fun in running together for a cause. Tarangini thanks all the participants and all the 26 kids for their spirit of participation even on a bitter cold weather day. Undoubtedly, they have showed wonderful spirit of TARANGiNi community.












# కళ్యాణ వైభోగమే ! శ్రీ సీతారాముల కళ్యాణమే!!

## Sri Sita Rama Kalyanotsavam!

TARANGiNi has organized "Sri Sita Rama Kalyanotsavam" on the auspicious occasion of Sri Rama Navami on Saturday, April 12th at 10 AM.

This Kalyanotsavam was performed by TARANGiNi in Cincinnati Hindu Temple. On this occasion, the idols of Lord Rama and Sita deities were decorated in grand silk clothes and in colorful flowers.

Amidst the chanting of Veda Mantras, The Kalyanam was performed and the entire temple wore an auspicious festive look. The delicious offerings by food volunteers made a perfect wedding luncheon. TARANGiNi thank the Sponsors, Volunteers and guests for their gracious support.

అద్భుతంగా, కన్నుల పండువగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన అతిథులందరికీ, సహకరించిన వలంటీర్లకు మరియు స్పాన్సర్లకు తరంగిణి హృదయపూర్వక ధన్యవాదాలు!













# రమణీయం ఈ తరంగణీయం....




























TARANGINI











TARANGINI

TARANGINI


TARANGINI


TARANGINI




సాహితి

# Refill The Magical Spirit Sack!

By: Deepthi Srinivas Pendyala



In the midst of the dawn,

Beauty lies right in the dew

World seems mighty bright

Nurturing lights inside you!

Sun rises and rises to the full

Motives stretch to the altitudes

World shows facts and challenges

Changing the phase of attitudes





About the time of dangling dusk

Ray of hope fades in thin mist

World reminds groans and pains

Sneaking there is a terrible twist

Moon light clears meddling clouds

Beam of clear mettle shines back

World praise's triumphs and victories

Refilling miraculous spirit sack...



*******

# మీరేమంటారూ??!

## తత్వానికి ప్రతి తత్వం - ఇదే ప్రకృతి తత్వం! -By: Deepthi Srinivas Pendyala

దేవుడి గుడిలో రాతికి దణ్ణం పెట్టగానే మనిషిలోని ఏ మలినమూ దూరమవదుకానీ,

చాకి రేవు లోని బండ కి కొట్టిన ప్రతీ వస్త్రమూ శుభ్రంగా తిరిగ వస్తుంది... మరైతే ఏది దైవము?!

గుడిలో బండా?! లేక చాకిరేవులోని బండా?!

ఈ తత్వమేదో వినగానే తర్కించకుండానే ఒప్పుకునేలా లేదూ?!

సినీ నటులు రంగనాథ్ గారు అందరికీ తెలిసే ఉంటారు... ఆయన రాసుకున్న తత్వమిది.

సరే, నాస్తికత్వాన్ని నమ్మే atheists కి ఇది భలేగా నచ్చవచ్చు. దైవభక్తి పిసరంత ఎక్కువున్న వాళ్ళేమో తిట్టుకున్నా, తిట్టకున్నా logic ని మెచ్చనూ వచ్చు.

మరైతే సమస్యేముందీ?! అంటారా?!ఏమో నాకైతే పెద్ద సమస్యే వచ్చి పడింది. నేనే ఉన్నాను...నాకో బంపర్ ఛాన్స్ వచ్చి, ఆ భగవంతుడే స్వయంగా ...వచ్చి 'వచ్చే జన్మలో నీవు రాయి లాగే పడుండాలి...చాకి రేవులో బండలా పడుంటావా?! గుడిలో విగ్రహం లా మలచమంటావా?! ' అని అడిగాడే అనుకుందాము... చక్కగా మరో సెకండ్ థాట్ లేకుండా అదేదో- గుడిలో పూజలందుకునే రాయిలా ఉండాలనే కోరుకుంటాను... అంటే ఈ బండ గొప్పదనే కదా?! నా చిట్టి బుర్ర కైతే ఇదే బావుంది. "అయ్యో, ఆ తత్వము నీకు సరిగ్గా అర్థం కానట్టుందమ్మా... ఆయననేది ఏ బండ జీవితం బావుందని కాదు... చాకి రేవు బండ బట్టలను శుభ్రపరిచేపాటి, ఈ దేవుడు మనుషుల్లో మలినాన్ని శుభ్రపరచలేడా?! ఎందుకిక దేవుడు?! ఏడి అసలు దేవుడు?! అంటున్నారమ్మా...అర్థం చేసుకోరూ అంటారా?! సరే వినండైతే... వస్త్రం ఎలా శుభ్రమవుతుందీ?! బండకేసి ధనాధన్ బాదితే! అంత బాదితే దానికి నోరు లేదు కనుక శుభ్రంగా బాదించుకుని మరీ శుభ్రపడిపోతుంది. మరి మనిషలా కాదే?! నిన్ను బాదుతాను రావయ్యా, నీలో కల్మషం ఎక్కువయ్యి, మరీ మురికి పట్టావు... అంటే మనిషి కదుల్తాడా?! చాకి రేవుకి వస్తాడా?! రాడు కాక రాడు!!

మరైతే మార్గమేంటి?! మురికి, మలినం వదిలేదెలా? మెల్లిగా... పద్దతిగా... భక్తీ, భయమూ అంటూ ఉండేలా దేవుడి దారిలోకి, ఒక సద్గురువు దారిలోకి మళ్ళించామే అనుకోండి, సగటు మనిషి కాస్తైనా దారిలో పడడంటారా?!పాపభీతి కాస్తైనా పనిచేయదంటారా?!



తనకి తాను బాదుకొమ్మంటే ఎలాగూ బాదుకోడు కనుక... ఒక కొబ్బరికాయ చేతికిచ్చి... 'నాయనా, ఇది బండకేసి కొడుతూ ... నాలో ఉన్న అహంభావం, కల్మషం కూడా ఇలాగే పటాపంచలయ్యి, కొబ్బరి లోపలి భాగం తెల్లగా మెరుస్తున్నట్టే, నా మనసూ స్వచ్చంగా మెరవనీ తండ్రీ ! అని ప్రార్థించమన్నారు పెద్దలు. కాస్త ఆ పనేదో చేయవయ్యా?' అన్నామంటే... "అవునా? దానిదేముందీ? నేను కోరుకున్నది జరిగిందంటే, ఒక్కటేమి ఖర్మ?! వంద కొబ్బరికాయలు కొట్టేస్తాను!" అని బ్రహ్మాండంగా ఒప్పుకుంటాడు...

100 సార్లు, ఒకేమాట వల్లించాక, కాసేపైనా ఆ ప్రభావం ఉండదంటారా?! అక్కడుంది మరి సూక్ష్మమంతా! గుడికెళ్ళే టైమూ లేదూ, హడావిడిగా గుడి కెళ్తే ప్రశాంతతా చిక్కట్లేదు అనిపించిందా... హాయిగా ఇంట్లో ఉన్న ఫోటో కి దణ్ణమెట్టుకున్నా చాలు... ఎంచక్కా ఏ బండ కాన్సెప్టూ తలలో దూరి ఇబ్బంది పెట్టదు కూడానూ! మీరేమంటారూ?!

*రోజూ దేవుని ఎదుట చేసే ఒక నమస్కారం... మనిషి లోని సంస్కారాన్ని తట్టి లేపుతుంది!*

# Winter Sports



TARANGiNi  Winter Sports Feb26 th న Jain temple  లో  ఆద్యంతం వినోదభరితంగా సాగాయి.

Carroms, Chess లో తమ ప్రావీణ్యత చూపించటానికి చిన్నారులు ఉత్సాహపడటం చూపరులకు ముచ్చట గొలిపింది.

మన దేశ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలని తెలియజెప్పే రీతిలో తయారుచేయబడిన Quiz Questionnaire ని చిన్నారులు చక్కగా  చదివి మన దేశ విశేషాలను ఆకళింపు చేసుకుని Feb26, 2014 న జరిగిన Quiz Competition లో పాల్గొన్నారు. పోటీ ఫలితాల్లో పాల్గొన్న చిన్నారులలో 80% పైగా చిన్నారులు 95% మించి మార్కులని సాధించటం చూసి, ఈ  తరం పిల్లల విజ్ఞాన దాహానికి దానోహం అనటం నిర్వాహకుల వంతుగా మారింది. కాగా, 10 and below విభాగంలో 4 చిన్నారులు 100% మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. మరో నలుగురు చిన్నారులు కేవలం ఒకే ఒక్క పొరపాటుతో తరువాతి స్థానాల్లో నిలిచారు.  March 8th న Pleasant Ridge లో జరిగిన Table Tennis పోటీలు సైతం అంతే సరదా సరదాగా సాగాయి. చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని winter sports  విజయవంతం చేసినందుకు గానూ, తరంగిణి ప్రత్యేక కృతజ్ఞతలని తెలుపుతుంది!! విజేతలకు శుభాకాంక్షలు!



# Winter Sports-2014 Results

| Event | Sub Category | Winner | Runners Up |
|---|---|---|---|
| **CHESS** | | | |
| | Chess 10 & Below | Vishnu Mangipudi | Kushal Kothapalli |
| | Chess 11 to 13 | Sushruth Manchineella | Aditya Vadlamani |
| | Chess 13 & Above | Shafiuddin Mohammed | Shobhan Ponna |
| | | | |
| **CARROMS** | | | |
| | Carroms 10 & Below Singles | Vignesh Gogineni | Nishanth Kondragunta |
| | Carroms 11 to 13 | Abhishek Nandra | Mahathi Mangipudi |
| | | | |
| | Carroms Mens Singles | Narendra Kondragunta | Sridhar Battina |
| | Carroms Womens Singles | Sudha Avasarala | Smitha Sadineni |
| | | | |
| **TABLE TENNIS** | TT Kids above 10 - Singles | Manas Pisati | Tejas Pisati |
| | TT Kids Doubles | Shashank Reddy & Ashutosh Annapantula | NO PRIZE |
| | TT Kids 10 and below - Singles | Tejas Pisati | Ashutosh Annapantula |
| | TT Mens Singles | Ravi Tata | Sridhar Ravuri |
| | TT Mens Doubles | Ravi Tata & Sunil Are | Varma Datla & Hari Pisati |
| | | | |
| **Quiz Competition** | Quiz Competition 10 & below | Shriya Pendyala | Rhushath Panyala |
| | | Vignesh Gogineni | Neeraj Koneru |
| | | Mahathi Mangipudi | Manasvi Guduru |
| | | Vishnu Mangipudi | Rinav Tata |
| | | | |
| | Quiz Competition Above 10 | Nishi Koneru | Anjali Chebattina |
| | | | |

# తరంగిణి తెలుగు పాఠశాల

సిన్సినాటి తెలుగు సంఘం, తరంగిణి మన తెలుగు భాషకి పట్టం కట్టే క్రమంలో ఏర్పరిచిన తెలుగు పాఠశాల తన లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతుంది. సంస్కృతి, సంస్కారం, సంప్రదాయాలే సదాశయాలుగా సాగుతున్న తెలుగు పాఠశాలలో చిన్నారులు మొదటి సెమిస్టర్ పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ప్రస్తుతం రెండవ సెమిస్టర్లో గుణింతాలు, వత్తులు, పదాలు, పద్యాలలో ప్రావీణ్యత సాధిస్తూ 2nd level స్ప్రింగ్ సెమిస్టర్ ని కూడా ముగించనున్నారు. పెద్దవారికైనా నోరు తిరగని పద్యాలు సైతం అలవోకగా చెబుతూ, స్వదేశంలోని పెద్ద తరంవారిని అలరించటం తెలుగు పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులకు అత్యంత ఆనందాన్ని ఇస్తుంది. ప్రతీ పండుగనూ సరదాగా మలిచి విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా మేళవించటం వల్ల, చిన్నారులు పాఠశాలకు రావటానికి ప్రత్యేకమైన ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ చిన్నారులు ఇలాగే చక్కటి శ్రద్ధతో తెలుగు నేర్చుకుని మన తెలుగు వైభవాన్ని నలుదిశలా చాటాలని ఆశిద్దాము.

తెలుగు పాఠశాలలో ప్రవేశానికై patasala@tarangini.org/ info@tarangini.org ని సంప్రదించగలరు.














# GRADUATING SENIORS-2014



TARANGiNi Congratulates our community's Graduating Seniors and wishes them success in everything they attempt. May their education continue to unlock their potential and give them the best opportunities in their future too.



## Nischala Nagisetty

College: The Ohio State University

Hobbies: Reading and Writing



## Alekya Goli

College: The Ohio State University

Hobbies: Tennis, Orchestra (Viola NOT Violin), Math



## Srinidhi Singuri

College: Case Western Reserve University (CWRU)

Hobbies: Speech and Debate, Tennis, Violin.



## Alisha Patil

College: University of Cincinnati

Hobby: Dancing



## Vamsidhar Cherukuri

College: Miami University, Oxford, OH

(Bachelor's Degree in Biomedical Engineering & A Minor in Pre-Med.)

# ACHIEVEMENTS OF TARANGINI COMMUNITY KIDS



*Queen City Classic Chess Tournament is one of the popular annual scholastic chess tournaments. This Tournament is hosted by Chess Masters and Grand Masters.

## Sushanth Koppula



Sushanth won the 1st place at Queen City Classic Chess Tournament in the 2nd grade - non rated section. Congratulations, Sushanth!



## Rhushath Reddy Panyala

Rhushath won the 3rd place at Queen City Classic Chess Tournament in the 2nd grade - non rated section. Congratulations Rhushath!.

## Sowmya Vytla



Sowmya got selected to be singing in E-TV Paadutha Teeyaga Program after recent mega Audition rounds. Her audition got selected for 2014 USA Competition in 9 to 12yrs age group that will be held in June.

*Paadutha Teeyaga is a Singing Competition that has introduced many talented singers to Film Industry in India. It is a best platform to showcase young performer's singing talent. These singing competitions will be held in major cities in USA. TARANGiNi wishes the success to Sowmya in the further rounds of this well-known Program.

## Sanjana Datla



The Mason High School Varsity A girl's tennis team won at Regionals and received Third place at The State Tournament which is considered to be the first time in Mason Tennis History.



TARANGiNi Community congratulates Sanjana for being a good part of this Team.

CONGRATULATIONS !!!

# TAXES BY CPA

## MANOJ GUPTA, CPA

*Did you prepare your tax return by yourself? Get your tax return reviewed by us for FREE.*

**TAX PREPARATION**

**ACCOUNTING SERVICES**

**PAYROLL SERVICES**

**FOREIGN BANK ACCOUNTS REPORTING**

**CERTIFIED QUICKBOOKS PROADVISOR**

**AUDIT**

**FINANCIAL STATEMENT PREPARATION**

**FORMATION- LLC, CORP., PARTNERSHIP**

**BUYING AND SELLING A BUSINESS**

**SALES TAX SERVICES**

**COMMERCIAL LOAN DOCS PREPARATION**


*Visit our website to access a wealth of free information relevant to immigrant community.*

*Are you subject to Foreign Bank Account Reporting Requirements? OVDI program has reopened.*



*Contact us to find out if S- Corp. is a better option than LLC.*

Manoj Gupta, CPA
Gupta & Associates, CPA, LLC
555 Metro Place North, Suite 100
Dublin, OH 43017
Ph: 614-344-4246 Fax: 866-541-5372
Email:MG@Gupta-CPA.com
**www.Gupta-CPA.com**


Curries
THE FLAVOR OF INDIA
Manan Raval - Hiral Agrawal
11963 Lebanon Rd. • Cincinnati Ohio 45241
Tel: 513.956.5678 • cincinnaticurries@gmail.com


BOMBAY GROCERS INC
Quality Indian Groceries
11965 Lebanon Rd
Sharonville, OH 45241
Phone : 513-733-5050
Fax : 513-733-1302
Business Hours.
OPEN 7 DAYS A WEEK
9 AM TO 9 PM

Comey & Shepherd REALTORS

CABR Circle of Excellence

Cincinnati Magazine FIVE STAR
Real Estate Agent Award Winner



**Barry Kaplan**

7870 E. Kemper Road, Suite 100
Cincinnati, OH 45249

Phone: 513-368-9000
Fax: 513-297-4257
E-mail: Barry@BarryKaplan.net

comey.com

## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

**$5.00 off**

When you spend $50* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included

## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

**$2.00 off**

When you spend $25* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482


* Rice and atta not included

# Professional Accounting & Consulting

**Certified Public Accountants**

- Business and Personal Tax Filings.
- Payroll
- Accounts Receivable and Payable
- 501 C(3) Filing and Compliance
- Churches
- Not-for Profit
- Gas stations and small businesses
- Estate Planning
- Trusts, Wills and Tax Planning

6406 Thornberry Ct, #220A
Mason, OH 45040
satishcpa@pafohio.com
Tel: 513-587-4000
Fax: 513-672-9478




## Satish Gangam , CPA, ACA

Certified Public Accountants

CPA
America Counts on CPAs®

SHAFIQUE GHASLETWALA
969 Reading Rd
Suite D
Mason, OH 45040

## Ruby Travels LLC

"We will show you the world."
Air • Cruises • Tours • Packages

Phone: 513-204-2838
513-309-0765
Fax# 513-672-0014
Open 7 Days A Week
E-mail: rubytravelsagency@yahoo.com

Comey & Shepherd REALTORS



**Priya Sangtani**
Executive Sales Vice President
OAR President's Sales Club 2007, 2012, 2013
CABR Circle of Excellence 2012, 2013

| | |
|---|---|
| Direct: | (513) 460-9969 |
| Office: | (513) 489-2100 |
| Fax: | (513) 297-7412 |
| E-mail: | psangtani@comey.com |
| Web: | comey.mobi/priya |

# Dental Care for the whole family

OPTIMAL FAMILY DENTAL



Dr. Meera Thunga, DDS

969 Reading Rd. Ste. J, Mason, OH 45050
www.ofdental.com
smile@ofdental.com

**PHONE: 513-770-0063**



***Best single malt collection***

***Outdoor covered Patio***

***Hookah On Patio***

***Largest wine collection***
***Private room for Parties.***



# BOMBAY BRAZIER

★ ★ ★ ★

*Finest Indian Cuisine & Bar*

IN HISTORIC DOWNTOWN MONTGOMERY
7791 COOPER ROAD • CINCINNATI OH 45242

513.794.0000 • OPEN MONDAY THRU SATURDAY 5PM - 10PM • FOLLOW US


GEMINI JEWELERS
MANUFACTURERS & WHOLESALERS OF EXQUISITE 22K JEWELRY
RADO
SWITZERLAND
4836 Business Center Way
Cincinnati, OH 45246
513 - 874 - 9303
One mile north of Tri County Mall on SR 747
"Of what worth is a creation if it can't put a sparkle in your eyes and a song in your heart"
RADO
jubilé
40-45%
off msrp
Gold
Kundan
Designer
Diamond
Open Polki
Polki Kundan
Ruby, Emerald
Sapphire & Pearls
Largest Manufacturer and Wholesaler in the USA

# Dr. RangaSai Brahmamdam

*Wishes*

*Tarangini Members*

## HAPPY UGADI!